RNI No: 2011 / 39606

# పబ్లిక్ టుడే

దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 271 శనివారం 29 నవంబర్ 2025

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## రాజంపేట డివిజన్‌లో కలపడంపై అభ్యంతరాల ఆహ్వానం:జిల్లా కలెక్టర్

పబ్లిక్ టుడే రాయచోటి, నవంబర్ 28: కడప జిల్లా, కడప రెవెన్యూ డివిజన్ లో భాగంగా ఉన్న ఒంటిమిట్ట మరియు సిద్ధవటం మండలాలను... అన్నమయ్య జిల్లా, రాజంపేట డివిజన్ లోకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఆయా మండలాలలో నివసిస్తూ ప్రభావితమయ్యే అవకాశం ఉన్న వారందరి ద్వారా ఈ ప్రతిపాదనపై అభ్యంతరాలు లేదా సూచనలను ఆహ్వానించడమైనదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరు అభ్యంతరాలను ప్రస్తుతం ఆ ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉందో ఆ కలెక్టర్ కు ఈనెల 27 నుండి నుండి 30 రోజుల లోపు ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా పంపగలరని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

### ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలు

## గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులుగా మారాలి

### సీఈఓ ఓబులమ్మ

చెన్నూరు: పబ్లిక్ టుడే: నవంబర్ 28:జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో అధికారులు, అనధికారులు సహకారంతో ఎస్ డబ్ల్యూ పిసిలలో తయారయ్యే వర్మీ కంపోస్టు ఎరువులు గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులుగా మారాలని సీఈఓ ఓబులమ్మ సూచించారు. శుక్రవారం రోజు **(మిగతా 2వ పేజీలో)**





## నకిలీ మద్యం కేసులో నలుగురికి 15 రోజుల రిమాండ్

ములకలచెరువు, పబ్లిక్ టుడే : ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న నలుగురిని శుక్రవారం తంబళ్లపల్లె JCJ కోర్టుకు తరలించారు. వారిలో A1 జనార్దన్ రావు, A27 శ్రీనివాస రావు, A28 రమేశ్ బాబు, A29 అల్లాబక్షులను పిటి వారెంట్‌పై తంబళ్లపల్లె కోర్టులో హాజరుపరిచారు. తంబళ్లపల్లె కోర్టు న్యాయాధికారి ఉమర్ ఫరూక్ నిందితులకు 15రోజుల రిమాండ్ విధించారు. నలుగురిని రిమాండ్ నిమిత్తం మదనపల్లె సబ్ జైలుకు తరలించారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు స్వర్ణయుగం

### జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ

తంబళ్లపల్లె నవంబర్ 28 పబ్లిక్ టుడే: రసాయన ఎరువుల పంటల తో అనారోగ్యంతో పాటు పర్యావరణం కాలుష్యం దృశ్య భవిష్యత్తులో రైతులు ప్రకృతి వ్యవసాయంతో స్వర్ణ యుగం సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కోటకొండ, కుక్క రాజు పల్లి పంచాయితీలో రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి మద్దతు ఈ అంశాలతో ముందుకు **(మిగతా 2వ పేజీలో)**



# క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

## కన్యాకుమారి ఎంపీ హెచ్ విజయ్‌వసంత్


ప్రొద్దుటూరు నవంబర్ 27 పబ్లిక్ టుడే: కాంగ్రెస్ పార్టీని జిల్లా స్థాయిలో బలోపేతం చేసే దిశగా నియామకాల ప్రక్రియను పర్యవేక్షించేందుకే రాహుల్ గాంధీ సూచనల మేరకు సంఘటన సృజన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కన్యాకుమారి ఎంపీ హెచ్ విజయ వసంత్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎస్ ఇర్ఫాన్ భాషా ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల క్షేత్రస్థాయి నుండి నాయకులు అభిప్రాయాల ఆధారంగా డిసిసి ఎన్నిక నిర్వహించు నున్నట్లు తెలిపారు దేశంలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించడం తమ లక్ష్యమని వెల్లడించారు తన పర్యటన పూర్తిగా డిసిసి నియామకంపై నాయకులను కార్యకర్తలను కలుసు కోవడానికేనని




ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి మాట్లాడుతూ గురువారం నుండి కాంగ్రెస్ పార్టీ సంఘటన సృజన కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. అందులో భాగంగా శు క్రవారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు రాహుల్ గాంధీ సూచనల మేరకు డిసిసి అభ్యర్థిగా సరైన నాయకుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు నాయకుల అభిప్రాయాలతో జిల్లా అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను రైతులను పూర్తిగా విస్మరిస్తోందని విమర్శించారు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ భాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంఘటన సృజన కార్యక్రమం ప్రధాన ఉద్దేశం డిసిసి పదవిని పారదర్శకంగా ఎన్నుకోవడమేనని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు బీసీసీ పదవికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. డిసిసి అధ్యక్షులుగా ఎన్నుకునేందుకు ప్రస్తుత అధ్యక్షురాలు విజయ జ్యోతి కి తమ పూర్తి మద్దతు ఉందని స్పష్టం చేశారు జిల్లాలో పార్టీకి సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయన్న విషయాన్ని ఆయన అంగీకరించారు రాహుల్ గాంధీని ప్రధానిగా వైఎస్ షర్మిలను సీఎంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## భక్తి శ్రద్ధలతో శ్రీ వీరాంజనేయ స్వామిని కొలుపుతీర్చిన భక్తులు

రామసముద్రం, నవంబర్ 28 పబ్లిక్ టుడే మండలంలోని చొక్కాండ్లపల్లి పంచాయతీ పురాండ్లపల్లి గ్రామ సమీపాన రోడ్డు మార్గం నందు శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ను అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ఇటీవల ఆ ప్రాంతంలో రోడ్డు ప్రమాదంతో ఓ వ్యక్తి మృతి చెందడంతో అక్కడ శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. గ్రామం మొత్తం గ్రామంలోని ప్రజలు పాడిపంటలు పశువులు అన్ని బాగుండాలని వృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడమే గ్రామ కమిటీల లక్ష్యం

ప్రొద్దుటూరు నవంబర్ 28 పబ్లిక్ టుడే: రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా గ్రామ కమిటీలు పనిచేస్తాయని వైసిపి నాయకులు తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ప్రకాష్ నగర్ లో వైసీపీ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు సంక్రాంతి లోగా డిజిటల్ ఐడి కార్డులు అందించాలని సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు ఈ సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి గోపవరం ఉప సర్పంచ్ బీరం



రాఘవేంద్రారెడ్డి ప్రచార కమిటీ ఉపాధ్యక్షుడు గుంటూరు వెంకటేష్ స్థానిక నాయకులు మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంభం వెంకటేశ్వర్లు ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్కే గౌస్ ఎంపీటీసీ బాలాజీ తుపాకుల అరుణ్ బండి పుల్లయ్య నాగేంద్ర మహేష్ తేజ సుదర్శన్ దస్తగిరి భాషా పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులుగా మారాలి

**(1వ పేజీ తరువాయి)**ఆమె చెన్నూరు ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాన్ని పరిశీలన గావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రత నెలకొల్పేందుకై అధికారులు తమ వంతు బాధ్యతలతో సహకరించి గ్రామాల్లోని చెత్త చెదారం పారిశుధ్య కార్మికులు, గ్రీన్ గార్డులసహకారంతో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు చేర్చడం జరుగుతుందన్నారు. తర్వాత వర్మీ కంపోస్టు తయారుచేసే విధానం గూర్చి గ్రీన్ గార్డులను అడిగి ఆమె తెలుసుకోవడం జరిగింది. అలాగే పారిశుద్ధ కార్మికులు, గ్రీన్ గార్డులు వర్మీ కంపోస్టు తయారీ అనంతరం అధికారులు ఎరువులను రైతులకు తగు విధంగా విక్రయిస్తే ఆ వచ్చే ఆదాయం గ్రామపంచాయతీలకు ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్‌రావు, డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు,చెన్నూరు గ్రామపంచాయతీ సెక్రటరీ ఎస్. రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు స్వర్ణయుగం

**(1వ పేజీ తరువాయి)**వస్తున్నట్లు చెప్పారు. ప్రతి రైతు రాబోయే ఐదేళ్లలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి ద్వారా పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ డిపిఎం వెంకట మోహన్ ప్రకృతి వ్యవసాయం భావితరాలకు వారసత్వంగా రావాలని నేడు ప్రకృతి ఆధారిత పంటలు రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు వంటి చిరుధాన్యాలపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా క్రిమిసంహారక మందులు వాడటం తగ్గించి ఆవు మూత్రం, పేడ, వేపాకు కషాయాలతో పంటల సస్య రక్షణ చేపట్టాలని తెలిపారు. మండల పశువైద్యాధికారి విక్రం రెడ్డి పాడి పెంపకం, పాల ఉత్పత్తి, పశు గ్రాసం, నిరోధక టీకాలు, గోకులాలు, కోళ్ల పెంపకం పలు సూచనలు చేశారు.ఏఓ రమణ కుమార్ మాట్లాడుతూ రైతులు రైతన్న మీకోసం కార్యక్రమాల ద్వారా వ్యవసాయం, పశు వైద్యం పై అవగాహన పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు సురేష్, సుధాకర్, రెడ్డి శేఖర్, శిరీష, రత్నమాలిక, రైతులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

పబ్లిక్ టుడే రాయచోటి: నవంబర్ 28: అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడన్నారు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా, కాంతి రేఖగా నిలిచారన్నారు. అటువంటి ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పూలే ఆశయాలకనుగుణంగా గత జగన్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషిచేసిందని ఆయన గుర్తు చేశారు. రాయచోటి పట్టణ నడిబొడ్డున పూలే విగ్రహాన్ని అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో పూలే జయంతి, వర్ధంతి వేడుకల



సందర్భంగా రాయచోటి లోని పూలే విగ్రహానికి ముస్తాబు చేసి, ఘనంగా నివాళులర్పించే వారని ఆయన గుర్తు చేశారు. ఇటీవల సదరు విగ్రహం ప్రమాదానికి గురై దెబ్బతిందని, ఆ విగ్రహానికి కూటమి ప్రభుత్వం మరమ్మతులు కూడా చేపట్టకపోవడం దారుణమన్నారు. నేడు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా అధికారులు, కూటమి నాయకులు ముస్తాబు చేసి ఘనంగా, వర్ధంతిని నిర్వహించి ఉంటే చాలా బాగుండేదన్నారు. కూటమి ప్రభుత్వాని కి బిసి లపై చిత్తశుద్ధి ఏంటో దీన్నిబట్టే అర్థమవు తోందన్నారు. 5 నెలల క్రితం బస్సు ఢీకొని జ్యోతిరావు పూలే విగ్రహం ప్రాంగణం ధ్వంసంమైనా కూటమి ప్రభుత్వంలో నేటికి మరమ్మతులకు నోచుకోని పరిస్థితి. ఇదేనా బిసిలపై వున్న గౌరవం. అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోని యోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగారాజా యాదవ్. మాజీ ఎంపీపీ నాగభూషణం. మాజీ ఎంపిటిసి శివయ్య. సువాసి శ్యాం కుమార్. రాష్ట్ర ట్రెండ్ యూనియన్ కార్యదర్శి సంజీవయ్య. జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు బుజ్జి బాబు. జిల్లా శాలివాహన అధ్యక్షులు నాగేంద్ర. రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి అంజయ్య. రజక సంఘం మండల అధ్యక్షులు జగదీష్. పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఇంతియాజ్. వైయస్సార్ ఖదీర్. సాదిక్. శివ. పలువురు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు అందజేసిన మానవత సభ్యులు

పబ్లిక్ టుడే సుండుపల్లి: నవంబర్ 28: మానవతా టి సుండుపల్లి వారి ఆధ్వర్యంలో వై వై ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం నందు విద్యార్థిని విద్యార్థులకు మానవతా నైతిక విలువలు అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో మొదటి బహుమతిగా మహేశ్వర్ టెన్త్ క్లాస్ 1000 రూపాయలు, రెండో 750 రూపాయలు మూడో బహుమతి నాగ వైష్ణవి 500 రూపాయలు సాధించారు. మానవతా సభ్యులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి చదివి తన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ముఖ్యంగా నైతిక విలువలను అలవర్చుకొని ఒక మంచి మానవత్వమున్న మనిషిగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవతా కన్వీనర్ కృష్ణంరాజు, ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, ఈసీ ఎడ్యుకేషన్ శంకర్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మానవతా సెక్రెటరీ అమృ నాయక్, మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రికెట్ లీగ్ విజేత రాయల్ చాలెంజర్స్

మదనపల్లి నవంబర్ 28 పబ్లిక్ టుడే: విజయ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మెన్ డాక్టర్ ఎన్. సేతు ఆదేశాలతో ప్రిన్సిపల్ నిశ్చిత సేతు ఆద్వర్యంలో స్థానిక జిఆర్టీ గ్రౌండ్ లో రెండు రోజుల పాటూ జరిగిన ఉత్కంఠ భరిత క్రికెట్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ విజేతలుగా నిలిచారు. మొదటి రోజు జరిగిన క్వాలిఫైయింగ్ మ్యాచ్ లలో మొత్తం ఎనిమిది టీములు పాల్గొనగా వాటిలో రాయల్ చాలెంజర్స్, విక్టరీ స్ట్రైకర్స్, రాయల్ ఎంపరర్స్, క్లాసిక్ నైట్స్ నాలుగు టీములు సెమీ ఫైనల్ కు చేరుకున్నాయి. వీటిలో రాయల్ చాలెంజర్స్, విక్టరీ స్ట్రైకర్స్ తో తలపడి విజయం సాధించగా, రాయల్ ఎంపరర్స్ పై క్లాసిక్ నైట్స్ టీం విజయం సాధించి ఫైనల్ కు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి క్లాసిక్ నైట్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ కు దిగిన రాయల్ చాలెంజర్స్ నిర్ణీత 10 ఓవర్లలో సంతోష్ వీరోచిత బ్యాటింగ్ తో పరుగుల వరద పారించాడంతో ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 112 పరుగులు సాధించింది. సంతోష్ కేవలం 26 బంతుల్లో 49 పరుగులు సాధించి జట్టు విజయానికి గట్టి పునాది వేసాడు. 49 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద బారీ షాట్ కు యత్నించి ఔట్ అయ్యి వెనుదిరిగాడు. దీంతో రాయల్ చాలెంజర్స్ టీం 112 పరుగులు సాధించింది. అనంతరం లక్ష్య చేధనకు దిగిన క్లాసిక్ నైట్స్ టీం పది ఓవర్లు ముగిసే సరికి ఆరు వికెట్ల నష్టానికి కేవలం 82 పరుగులు మాత్రమే సాధించింది. దీంతో రాయల్ చాలెంజర్స్ సునాయసంగా విజయం సాధించింది. క్లాసిక్ నైట్స్ టీం లో చరిత్ 29, క్యాప్టెన్ మణికంఠ 18 పరుగులు మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్థాయిలో పరుగులు సాధించలేకపోయారు. విజయం సాధించిన రాయల్ చాలెంజర్స్, రన్నర్స్ గా నిలచిన క్లాసిక్ నైట్స్ జట్లకు మదనపల్లి శాసనసభ్యుడు షాజహాన్ బాషా, విజయ భారతి పాఠశాల చైర్మెన్ డాక్టర్ ఎన్. సేతు, ప్రిన్సిపాల్ నిశ్చిత, బిటి కళాశాల ప్రిన్సిపాల్ మలిగి రాఘవరెడ్డి లతో కలసి ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహజమని క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఇంత చక్కగా రాణించిన క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### చమర్తి జగన్ మోహన్ రాజు

పబ్లిక్ టుడే రాజంపేట: నవంబర్ 28: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు చమర్తి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల నుంచి దాదాపు 60కి పైగా అర్జీలను ఆయన స్వీకరించారు. పెద్ద ఎత్తున ఒంటిమిట్ట మండలానికి చెందిన పెన్న పేరూరు మరియు మంటపం పల్లె గ్రామ ప్రజలు వైకాపా నేతల చెరనుంచి మా భూములు మాకు ఇప్పించాలని,అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా మాకే అందుతున్నప్పటికీ, భూముల్లోకి మమల్ని వైకాపా



నాయకులు పోనివ్వకుండా అడ్డు పడుతున్నారని చమర్తి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాజంపేట ప్రాంతాలకు చెందిన వరదయ్య గారి పల్లె గ్రామస్తులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నేతల భూ ఆక్రమణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తానని చమర్తి జగన్ మోహన్ రాజు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆ సమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని ఆయన తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, నందలూరు మండల పార్టీ అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య,సిద్ధవటం మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి జి.వీ సుబ్బరాజు పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రధాత జ్యోతిరావు పూలే




పోరుమామిళ్ల (పబ్లిక్ టుడే) : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,స్త్రీ విద్య కోసం జీవితాన్ని ధారపోసిన స్ఫూర్తి ప్రధాత జ్యోతిరావు పూలే అని ఎస్టియు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి. రమణారెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి యు. సుబ్రమణ్యం పేర్కొన్నారు. శుక్రవారం పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి. క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమును నిర్వహించడం అయినది. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన తదనంతరం రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అంటరానితనంను రూపుమాపడంలో పూలే చేసిన కృషి మరువలేనది అన్నారు. అణగారిన వర్గాలు, సమాజ అభ్యున్నతి కోసం పాటుపడి మహాత్ముడుగా కీర్తి గడించారన్నారు. స్త్రీ విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి బాలికల విద్య కోసం పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు అన్నారు. ఎన్నో అవమానాలు,ఒత్తిడిలు తట్టుకొని తన సతీమణి అయిన సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా సమాజానికి సేవ చేయడానికి ముందుకు నడిపించిన మహనీయుడన్నారు. అటువంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత, ప్రజాప్రతినిధులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు చంద్రశేఖర్, చంద్రహాసరెడ్డి,పుల్లయ్య, రీజనల్ కోకన్వీనర్ రమణ,ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు, జిల్లాకార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, గురయ్య, మూల రామకృష్ణారెడ్డి,ఆనంద్,ఎం. నారాయణరెడ్డి, మండల శాఖల ప్రధానబాధ్యులు వి.వి.నారాయణ, జయరామిరెడ్డి, శ్రీనివాసులు, నాగసుబ్బారెడ్డి, బాలచెన్నయ్య, గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

పోరుమామిళ్ల పబ్లిక్ టుడే : ఉపాధ్యాయులకు చెల్లించవలసినటువంటి అన్ని రకాల బకాయిలు తక్షణమే చెల్లించాలి. ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి నెలలో సరెండర్ లీవ్ బిల్లులు పెట్టినప్పటికీ ఉపాధ్యాయులకు గత మూడు సంవత్సరాల నుండి సరెండర్ లీవ్ అమౌంట్ చెల్లించడం లేదు. అలాగే పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలు, పిఆర్సి బకాయిలు తక్షణమే చెల్లించి కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిన్నపు రెడ్డి వెంకట రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# సచివాలయం సిబ్బంది లేక ప్రజల పడిగాపులు

పోరుమామిళ్ల పబ్లిక్ టుడే : ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పోరుమామిళ్ల రంగసముద్రం సచివాలయం 1 ను ఈరోజు ప్రజల ఫిర్యాదు మేరకు సందర్శించడం జరిగింది ప్రభుత్వము ఈరోజు లాస్ట్ డేట్ అని చెప్పారు ఆధార్ కార్డులో చేర్పులు మార్పులు కానీ సచివాలయం వన్ లో సరైన సమాధానం చెప్పే వాళ్ళు కూడా లేరు ప్రజలు ఉదయం నుండి కూడా పడిగాపులు కాస్తున్నారు సమయపాలన పాటించని ఈ సచివాలయం సిబ్బందిని ఆర్డీవో గారు కలెక్టర్ గారు చొరవ తీసుకొని వాళ్లకు సరైన ట్రీట్మెంట్ ఇవ్వగలరు ప్రజలకు అందుబాటులో ఉండి సరైన పద్ధతిలో జవాబు చెప్పవలసి ఉన్న నిర్లక్ష్య వైఖరిగా ఆఫీసు రాకుండా జీతాలు తీసుకుంటున్న ఇలాంటి అధికారులను మరి కలెక్టర్ గారు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో ప్రజలు ఎదురుచూస్తున్నారు చాలాసార్లు ప్రజలను నిర్లక్ష్యంగా మాట్లాడడం ఏదో ఒకటి నేపముతో వాళ్లను రేపు ఎల్లుండి రమ్మనడం వాళ్ళ సొంత పనుల గురించి ప్రజలను ఇబ్బంది గురి చేస్తూ మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అనే వ్యవహారశీలు కూడా అధికారులు మాట్లాడడం జరిగినది ప్రజలతో చేస్తున్న ఇలాంటి అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ఫణి రావు కోరుతున్నారు సచివాలయం వ్యవస్థలో ఉన్న అధికారులు సరైన పద్ధతిలో ఉండాలి అంటే సంబంధిత అధికారులు వాళ్లపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు సభ్యులు కోరుచున్నారు.








# డిప్యూటీ ఎంపీడీవో సురేష్‌బాబు సేవలు మరువరానివి

## బదిలీపై వెళ్లిన మండల అధికారికి ఘనంగా సన్మానం

చెన్నూరు: పబ్లిక్ టుడే: నవంబర్ 28: చెన్నూరు మండలంలో గత ఐదు సంవత్సరాలుగా ఈవోఆర్డి, డిప్యూటీ ఎంపీడీవోగా మండలానికి అందించిన సేవలు మరువరానివని చెన్నూరు పరస్పర సహకార పరపతి సంఘం అధ్యక్షుడు ముండ్ల శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గుర్రంపాడు సచివాలయంలో స్థానిక వైసీపీ నాయకుడు చల్లా వెంకటసుబ్బారెడ్డి, ముండ్ల శ్రీనివాసులు రెడ్డి కలిసి డిప్యూటీ ఎంపీడీవోకు చెన్నూరు నుంచి రాజుపాలెం మండలానికి బదిలీపై వెళ్లిన గంగన సురేష్‌బాబుకు శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పరిశుభ్రత, పచ్చదనం,తడి పొడి చెత్త సేకరణ, ఎస్ డబ్ల్యు పిసి నిర్వహణవంటి




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అమలుపరిచే కార్యక్రమంలో ఆయన ఎంతో శ్రద్ధగా పాల్గొని చెన్నూరు గ్రామాన్ని రాష్ట్ర పరిశుభ్ర ఆదర్శ గ్రామపంచాయతీ అవార్డుకు, బయనపల్లి గ్రామాన్ని జిల్లా పరిశుభ్ర ఆదర్శ గ్రామపంచాయతీగా అవార్డులు పొందేందుకు అహర్నలు కృషిచేసిన వ్యక్తులలో ముఖ్యుడిగా ఉన్నారని కొనియాడారు. ఇవే కాకుండా మండలంలోని సంబంధిత అధికారులతో ,ప్రజాప్రతినిధులతో ఎంతో సమన్వయంతో వారికి సహకరిస్తూ మండల అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని వివరించారు. ఇటువంటి అధికారులు మళ్లీ చెన్నూరు మండలానికి రావాలని ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులు కూడా కోరుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా అన్ని గ్రామపంచాయతీలలో ఎస్డబ్ల్యూపీసీల అభివృద్ధికై శ్రద్ధ తీసుకున్న వ్యక్తిగా ,ఈ అంశాలపై ఎన్నోసభలు ,సమావేశాలనుఏర్పాటుచేసి అధికారులు, ప్రజాప్రతినిధులలో పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన కల్పించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని ప్రశంసించారు. దీంతోపాటు గ్రామస్థాయి అధికారులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వాటి పరిష్కారం చూపుతూ వారి మన్ననలను పొందిన వ్యక్తిగా ఆయన పేరు తెచ్చుకున్నారని పొగిడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు చల్లావెంకటసుబ్బారెడ్డి, ముండ్ల శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుజిత ,అగ్రికల్చర్ అసిస్టెంట్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు సెక్టార్‌లో 9 అంగన్వాడీ సహాయకుల ఖాళీలు

## డిసెంబర్ 7 వరకు దరఖాస్తులు స్వీకరణ

పీలేరు, నవంబర్ 28, పబ్లిక్ టుడే: పీలేరు సెక్టార్ పరిధిలో అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేయడానికి మొత్తం 9 అంగన్వాడీ సహాయకురాళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సిడిపిఓ రాజమ్మ ప్రకటించారు. స్థానిక గ్రామాల్లో మహిళలు స్వయం సమర్థులుగా మారేందుకు అంగన్వాడీ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తోందని, ఈ నియామకాలు గ్రామస్థాయిలో సేవలను మెరుగుపరచడానికి దోహదం చేయనున్నట్లు ఆమె తెలిపారు. సిడిపిఓ వివరాల ప్రకారం ౧ కె.వి.పల్లి మండలంలో 2, కలకడ మండలంలో 5, పీలేరు మండలంలో 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అర్హతలు కలిగిన మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను డిసెంబర్ 7, 2025 సాయంత్రం 5 గంటల లోపు పీలేరు సిడిపిఓ కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తులకు అవసరమైన పత్రాలు మరియు అర్హత ప్రమాణాలను కార్యాలయంలో పొందవచ్చని అధికారులు తెలిపారు. ఖాళీల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి, త్వరలో ఎంపికల షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు సిడిపిఓ రాజమ్మ వెల్లడించారు. నియామకాలు పూర్తయితే అంగన్వాడీ కేంద్రాల్లో సేవల నాణ్యత మరింత మెరుగవుతుందని ఆమె పేర్కొన్నారు.



## కడప బిడ్డ హాకీ స్టిక్..

# ఈ చరిత నేషనల్ హాకీ టోర్నీకి రెడీ

పులివెందుల పబ్లిక్ టుడే : తిరుపతి జిల్లా చంద్రగిరి లో నవంబర్ నెల 22 నుండి 25వ తేదీ వరకు జరిగిన 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) అండర్ 14 అమ్మాయిల హాకీ టోర్నమెంట్ లో వైఎస్సార్ కడప జిల్లా హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన శ్రీ విద్యాధరి హైస్కూల్ లో 7వ తరగతి చదువుతున్న ఎన్. చరిత అద్భుత ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ అండర్ 14 హాకీ జట్టుకు ఎంపికైంది. స్కూలు సీఈవో భాను ప్రకాష్, కరెస్పాండెంట్ నాగరాజు లు హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్ 22 నుంచి 27వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో ఎస్ జీఎఫ్ ఆధ్వర్యంలో నేషనల్ హాకీ టోర్నీలో అండర్ 14 ఆంధ్రప్రదేశ్ టీమ్ తన సత్తాను చాటనుంది. ఇక కడప బిడ్డ ఎన్. చరిత రాష్ట్ర జట్టుకు ఎంపికై నేషనల్ టోర్నీలో ఆడటానికి వెళ్తోంది, ఈ సందర్భంగా శ్రీ విద్యాధరి స్కూల్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాభివందనాలు తెలిపారు.



# దేవిశ్రీ హంతకుడిని కఠినంగా శిక్షించాలి

రామసముద్రం, నవంబర్ 28పబ్లిక్ టుడే మండలంలో చొక్కడ్లపల్లి పంచాయతీ బిక్కం వారి పల్లి గ్రామంలో ఓ యువతి దేవిశ్రీ బెంగళూరులో పై చదువులు చదువుకుంటూ ఆదివారం ధారణ హత్యకు గురైంది. ఈ సంఘటన అటు కర్ణాటక ఇటు ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాలో సంచలనగా మారింది. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఆదేశాలతో మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ పర్యవేక్షణలో మండల కేశవరెడ్డి, స్థానిక సర్పంచ్ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ గెవ్వన్నా ఆధ్వర్యంలో బిక్కం వారి పల్లి గ్రామంలో శుక్రవారం పర్యటించి దేవిశ్రీ కుటుంబ సభ్యులను వారి తల్లిదండ్రులను రెడ్డప్ప జగదమ్మ వారి కుమారుడని వైసిపి నాయకులు పెద్ద ఎత్తైన వచ్చి దివ్యశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఐదు నిమిషాల పాటు మౌనం పాటించి ఆమె ఆత్మ చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ బెంగుళూరులో



హత్యకు గురైన దేవిశ్రీ హంతకులను కఠినంగా శిక్షించాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. వైసిపి నాయకులు రెడ్డప్ప కుమార్తె దేవిశ్రీ బెంగళూరులో హత్యకు గురయ్యారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

దేవిశ్రీ తల్లిదండ్రులు కంటి తడి పెట్టడంతో వారికి ధైర్యం చెప్పి వైసిపి పార్టీ పెద్దలు ఎంపీ మిథున్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మేము అంతా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. త్వరలో ఎంపీ మిథున్ రెడ్డి మిమ్మల్ని పరామర్శించడం కోసం వస్తారని తెలిపారు. ఈ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్,కొండూరు కృష్ణారెడ్డి, ఇంచార్జ్ ఎంపీపీ రమణారెడ్డి, సుదర్శన్ బాబు శెట్టి, గంగప్ప,రైతు విభాగ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,తిమ్మయ్య, చంగారెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి వీరే గౌడ్,మండల యూత్ అధ్యక్షులు బాలాజీ,మండల మైనార్టీ సెల్ సర్దార్ భాష, హరి ప్రసాద్ నాయుడు, నాగప్ప,ఉపాధ్యక్షులు కృష్ణప్ప,మండల ఎస్సీ సెల్ శివ, విజయ్. సుజ్ఞాన మూర్తి,చెంగారెడ్డి, నరసింహులు, నాగార్జు,వివిఎస్ రెడ్డి, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చెన్నక్రిష్ణ,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహులు కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసిపి నాయకులు



రామసముద్రం, నవంబర్ 28 పబ్లిక్ టుడే: మండలంలో పురండ్లపల్లి కి చెందిన వైసిపి నాయకులు నరసింహ లు రెడెప్ప రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. నరసింహ లు మృతి చెందగా రెడెప్ప తీవ్రగాయలతో చికిత్స పొందుతున్నారు. నరసింహ లు కుటుంబ సభ్యులను, రెడ్డప్పను వారి కుటుంబ సభ్యులను నిసార్ అహమ్మద్ పరామర్శించిన ధైర్యం చెప్పారు. పార్టీ పరంగా అన్నివిధాలా అండగా వుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశవరెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, కొండూరు కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ రుక్మిణి మ్మ రాష్ట్ర బీసీ జనరల్ సెక్రెటరీ గెవన్న, ఇంచార్జ్ ఎంపీపీ రమణారెడ్డి,తిమ్మయ్య, రెడ్డి వీర గౌడ్,నాగప్ప,సుదర్శన్ బాబు, రైతు విభాగ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, విజయ్, హరి ప్రసాద్ నాయుడు, సుజానమూర్తి, చెంగారెడ్డి, మండల మైనార్టీ సెల్ సర్దార్ భాష, కృష్ణప్ప, శివ, నరసింహులు,నాగార్జున, వివిఎస్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి, చెన్నక్రిష్ణ,శంకర్ నాయక్ వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ రేంజర్స్ టీం క్లీన్ అండ్ గ్రీన్

బి. కొత్తకోట నవంబర్ 28 పబ్లిక్ టుడే :మదనపల్లి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ రేంజర్స్ టీం విద్యార్థులు శుక్రవారం బి.కొత్తకోట మండల పరిధిలోని హార్సిలీ హిల్స్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థినులు నేచర్ క్యాంప్ లో భాగంగా హిల్స్ లోని గంగోత్రి, మానస సరోవరం, ఏనుగు మల్లమ్మ గుడి, గాలి బండ పరిసర ప్రాంతాల్లో దాదాపు 100 కేజీల ప్లాస్టిక్కు సేకరించారు. అదేవిధంగా అడవిలో విత్తన బంతులను నాటారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ వేత్త కలకుంట రఘురాం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం అటవీశాఖ, పర్యాటకశాఖ, ప్రమాణ శాఖ లో ద్వారా విజయవంతమైనట్లు రేంజర్ లీడర్ మోహన్ వల్లి, గైడ్ కమిషనర్ శకుంతలమ్మ మరియు అని రీసెంట్ రేంజర్ టీం తెలిపారు.





## కురవపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

కె.వి పల్లి, నవంబర్ 28, పబ్లిక్ టుడే: కురవపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం. ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధ సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కేవీ పల్లి మండలం గోరంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కురవపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మొత్తం 48 పశువులకు గర్భకోసవ్యాధి చికిత్సలు అందించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే 216 పశువులకు పిడుగులు నివారణ కోసం మందుల పిచికారీ చేపట్టగా, 79 దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. 24 పశువులకు సాధారణ వైద్య సేవలు కూడా అందించారు. రైతులకు పశుపోషణలో మెలకువలు, గడ్డి పెంపకం, ఉచిత నట్టల నివారణ కార్యక్రమం, పేయ దూడల ఇంజక్షన్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీలేరు సహాయ సంచాలకులు డాక్టర్ రవికుమార్, పశు వైద్యులు డాక్టర్ సాదిక్, జెవివో శంకర, జగదీష్, ఏ.హెచ్.ఏ. చందన, వివేక రమణ, తాతయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# గ్రామ కూడళ్లలో తిష్ట వేస్తున్న వాహనాలపై కార్యదర్శికి ఫిర్యాదు

చెన్నూరు: పబ్లిక్ టుడే: నవంబర్ 27: చెన్నూరు గ్రామం వీధులకూడళ్లలో వాహనాలు తీష్ట వేసి నిలిపివేయడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,ఈ సమస్యకు పరిష్కారం చూపాలని శ్రీరామ్ నగర్ కాలనీవాసులు స్థానిక సర్పంచ్ వెంకటసుబ్బయ్యకు, కార్యదర్శి రాజేష్ లకు ఫిర్యాదు చేస్తూశుక్రవారం రోజు వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రంలో భాగంగా చెన్నూరు హైవే కొత్త రోడ్డు నుంచి శ్రీరాం నగర్ కు వెళ్లే రహదారి గుండా శివాలపల్లే, గోపవరం, పుష్పగిరి, కాశీశ్వరం తదితర గ్రామాలకు ప్రజల రాకపోకలు,ద్విచక్ర వాహనాలతో తో పాటు, భారీ వాహనాలు కూడా తిరుగుతూ ఉంటాయి. అయితే



రహదారి ప్రారంభంలోనే ఉన్న దుకాణాల వద్ద పలు రకాల వాహనాలను నిలిపివేయడంతో అన్ని రకాల ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారని పేర్కొన్నారు. కావున సర్పంచు, కార్యదర్శులకు తగువిధంగా చర్యలు తీసుకొనిఈ అంతరాయాన్ని తొలగించాలని అలాగే ప్రజలకు సౌకర్యం చేకూర్చాలని స్థానిక ప్రజలు వినతి చేసుకున్నారు. అలాగే చెన్నూరు భవాని నగర్-1 కూడలి వద్ద కూడా నిత్యం వాహనాలు నిలిపివేయడంతో గ్రామంలోకివెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడుతుంది. ఇక్కడ ఎస్బిఐ బ్యాంక్ ఉండడంతో వినియోగదారులు బ్యాంకు పని నిమిత్తమై వచ్చినవారు వాహనాలను ఈ రహదారి కి అడ్డంగా నిలిపివేయడంతో ఆ దారి గుండా లోపలికి వెళ్లాలంటే సమస్యగా మారింది. ఈ అంతరాయం కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు తొలగించి ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం

పీలేరు, 26 నవంబర్, పబ్లిక్ టుడే: దేశ ప్రజల గుండెచప్పుడైన భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుని బాధ్యత అని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పేర్కొన్నారు. పీలేరు పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి 76వ



రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తరువాత జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించి, 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన విధానాలను స్మరించుకున్నారు. ఆరోగ్యం క్షీణించిన పరిస్థితుల్లో కూడా 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజులపాటు శ్రమించి రాజ్యాంగ రచన పూర్తి చేసి దేశ ప్రజలకు అపూర్వమైన బహుమతిగా అందించిన మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అన్ని వర్గాల సంక్షేమం, సమానత్వం, అభ్యున్నతి లక్ష్యంగా రూపొందిన భారత రాజ్యాంగం ప్రపంచ చరిత్రలో మహాద్భుత గ్రంథమని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితం, స్ఫూర్తిదాయక సేవలను విద్యార్థులకు చేరువ చేయడానికి ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కే. గట్టప్ప, జెట్టి మల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, కే. రాజమ్మ, ముల్లంగి గురవయ్య, పల్లెపోగు హరినాథ, సువర్ణ మల్లయ్య, రామ్మూర్తి, ఉప్పలపాటి గోవర్ధన్ రాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లికి త్వరగా ఇన్చార్జిని నియమించాలి

## తెలుగు తమ్ముళ్లు డిమాండ్

ములకలచెరువు, పబ్లిక్ టుడే. స్థానిక సంస్థ ఎన్నికలకు గడువు దగ్గర పడనుంది. ఈ పరిస్థితుల్లో తంబళ్లపల్లెకు రెండో నెల కావస్తున్న ఇంతవరకు ఇన్చార్జిని నియమించుకోవడం తెలుగు తమ్ముళ్లు నిరాశ పడుతున్నారు. సముద్రం నిండా నీరు త్రాగేందుకు చుక్కనీరు కరువు అన్నట్టు గా రాష్ట్రంలో అధికారంలో ఉండి ఒక్క తంబాలపల్లిలో ప్రతిపక్షంలో ఉన్నట్టు ఉండమని తెలుగు తమ్ముళ్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారం ఉన్నప్పటికీ తాము ఏమి చేసుకోలేక మిగతాజీవుల ఉన్నామని అంటున్నారు. ఇప్పటికైనా అధిష్టానం స్పందించి తంబాలపల్లికి వీలైనంత త్వరలో ఇన్చార్జిని ప్రకటించాలని నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు.




# 'మీ రక్షణ-మా బాధ్యత' నినాదంతో పోస్టర్లు ఏర్పాటు

చెన్నూరు: పబ్లిక్ టుడే: నవంబర్ 27: జిల్లా ఎస్పీ నచ్చేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు చెన్నూరు పట్టణంలో శుక్రవారం రోజు స్థానిక సీఐ ఎం. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మీ రక్షణ మా బాధ్యత నినాదంతో ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్లను సూచిస్తూ శుక్రవారం రోజుగ్రామ కూడళ్లలో పోస్టర్లను ఏర్పాటు చేశారు. ఈ పోస్టర్లలో ఆపద సమయాలలో తక్షణ సహాయంకోసం హెల్ప్ లైన్ నంబర్లు, పిల్లల రక్షణ, గృహహింస, మహిళా వేధింపులు, సైబర్ నేరాలు, సైబర్ మిత్ర వంటి సూచికలతో నంబర్లు తెలియజేస్తూ పోస్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ఎం. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎవరికైనా ఎటువంటి ఆపద సమయాలు ఎదురైనప్పుడు పోలీసులు ఏర్పాటుచేసిన ఈ సూచిక బోర్డర్లో ఏర్పాటైన నంబర్ల సహాయంతోమీకు ఎదురైన సమస్యల నుంచి సహాయం పొందవచ్చు అన్నారు. ఈ బోర్డులను కేవలం గ్రామ కూడలిలోనే కాకుండా హైవే రహదారిలో కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మీ రక్షణ మా బాధ్యత అనే అంశాల పోలీసుల ద్వారా సామాన్య మనుషులు కూడా సహాయం సహాయం పొందిందుకై జిల్లా పోలీసు అధికారులఆదేశాల మేరకుఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

పీలేరు, నవంబర్ 28, పబ్లిక్ టుడే: పీలేరు పట్టణం నందు చైతన్య జూనియర్ కళాశాలలో వైయస్సార్ విద్యార్థి విభాగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అస్పృశ్యులకు కూడా బోధించుటకు ఉపాధ్యాయు లెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావ్‌పూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక



ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులెట్కన గోవింద్, వల్వేకర్‌ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851-52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించేవాడు. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారిదీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ పూలే 1890 నవంబరు 28న కన్నుమూశాడు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి అచ్చన్నాయుడుని కలిసిన జనసేన నాయకులు

చిట్వేలి పబ్లిక్ టుడే ప్రతినిధి: అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం రైల్వే కోడూర్ నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు రాయలసీమ జనసేన కన్వీనర్ జోగినేని మణి వారి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కింజారపు అచ్చం నాయుడుని కలిసిన జనసేన పార్టీ ముఖ్య నాయకులు పార్టీ నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘముగా చర్చించారు. పార్టీని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం జనసేన పార్టీలో ఉంటుందని పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని రాబోయే ఎలక్షన్లకు మనమందరం ఒకటిగా మన నాయకుడు పవన్ కళ్యాణ్ వారి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరము కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ రైల్వే కోడూర్ జనసేన నాయకులు తెలిపారు ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని అవమానాలు ఎదురైనా జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని దీనికంతటికి సిద్ధముగా ఉన్నామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు తో పాటు జనసేన పార్టీ పొలిటి బ్యూరో వ్యవహారాల చైర్మన్ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాదను కలిసి పార్టీ భవిష్యత్తు పైన చర్చించారు. అలాగే పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మరియు జనసేన ప్రోగ్రాం కమిటీ చైర్మన్గా కళ్యాణ్ చక్రవర్తి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండల మహేష్ ను మర్యాదపూర్వకముగా కలిశారు. జనసేన రాజకీయ వ్యవహారాల చైర్మన్ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ ను కలిసి కోడూరు నియోజకవర్గ అభివృద్ధి పరిస్థితులను రాయలసీమ జనసేన కన్వీనర్ జోగినేని మణి మరియు ఏనుగుల జగన్మోహన్ చిట్వేల్ మండలం రాజు గుంట గ్రామం జనసేన నాయకుడు ఆనాల సునీల్ పగడాల శివకుమార్ ఆలం రమేష్ తదితరులు పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలిపారు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క జనసేన సైనికుడు నడుచుకుంటాడని పార్టీ అభివృద్ధికి లక్ష్యంగా పనిచేస్తామన్నారు.








## ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములు దళితులకు దక్కాలి

పుల్లంపేట పబ్లిక్ టుడే నవంబర్ 28న ప్రతినిధి : అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం అనాసముద్రం గ్రామపంచాయతీ పాపక్క గారి పల్లె మాల పల్లెలో ఇంటి స్థలాలు 1993 సంవత్సరములో సర్వే నెంబర్ 1381/1 లో పట్టాలు ఇవ్వడం జరిగినది అయితే గురువారం నాడు కదిరి సుబ్బరాయుడు అనే వ్యక్తి ఎస్సీలకు ఇచ్చిన ఇంటి స్థలాలపై కబ్జా చేసి జెసిపి పెట్టి సదును చేస్తున్నారని సమాచారం తెలుసుకుని ఈ విషయమై మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ అంబేద్కర్ సేన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోలంరెడ్డి మల్లికార్జున మాల మహానాడు సీనియర్ స్టేట్ నాయకులు కొమ్ము ఎల్లయ్య మండలంలో మంత్రాజపురం మాజీ సర్పంచ్ మరియు అంబేద్కర్ యూనియన్ సీనియర్ నాయకులు కొరముట్ల వెంకటసుబ్బయ్య అక్కడికి చేరుకొని సమస్యను ఎమ్మార్వో మాట్లాడి పరిష్కారం చేయమని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామం సంబంధించిన నాయకులు దళితులు నాయకులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు జనసేన పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలుపరచాలి

బద్వేల్ (పబ్లిక్ టుడే) నవంబర్ 28: రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లు సుమారు 20 వేల మంది ఉన్నారని జనసేన పార్టీ ఎన్నికల సందర్భంగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీ ప్రకారం ఎన్నికల మేనిఫెస్టో ను వెంటనే అమలు చేసి ఆదుకోవాలని కోరుతూ ఏపీ వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర "వైస్ చైర్మన్" నల్లిపోగు నాగేశం. ఆధ్వర్యంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ గారిని విజయవాడ నగరం కానూరు లోని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కేంద్ర కార్యాలయం నందు ఆయనను ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంతో ప్రతిష్టాత్మమైన రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లు దశాబ్దాలు కాలంగా ప్రభుత్వాలను నమ్ముకుని గ్రామాలలోని ప్రజలకు. ప్రభుత్వానికి. ప్రధానంగా రైతులకు. మధ్య వారధిగా ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నో దశాబ్దాలు గడిచినా ఎన్ని ప్రభుత్వాలు మారినా వీఆర్ఏ ల జీవితాలలో ఎలాంటి మార్పు లేదు. క్షామం తప్ప సంక్షేమం లేదు. కుటుంబాలు ఇంటిల్లిపాదీ అర్థాకలి తో జీవణం గడుపుతన్నామని . మా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే దశాబ్దాల కాలంగా తిష్ట వేసి ఉన్నాయని వారు వాపోయారు. ప్రభుత్వాలకు రాత్రి. పగలు. అనే తేడా లేకుండా చావు పుట్టుకల సమాచారం మొదలుకొని అన్ని పనులకు



వీఆర్ఏ కీలకం.పకృతి వనరులు. ప్రమాద విపత్తులు. పంటల భీమా. భూకొలతలు. రీ సర్వే. చివరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసే రేషన్ షాపు ఇన్చార్జి డీలర్లుగా కూడా విఆర్ఎ లు పని చేస్తున్నారని తెలిపారు. వీఆర్ఏ లు ఎక్కువ శాతం.ఎస్సీ.ఎస్టీ. బిసి.ముస్లిం.మైనార్టీ.వర్గాలకు చెందిన పేదవారే. వీరు కటిక పేదరికంతో.దారిద్రంతో. కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఈ వీఆర్ఏ వ్యవస్థలో ఎదుగు. బొదుగు. లేక ఎటూ వెళ్లలేక నిశ్చేస్టులై కన్నీటి పర్వతమవుతున్న వారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. 8 సంవత్సరాలు నుండి జీతం లో పెంపుదల లేదని. కేవలం ? 11000 రూపాయలు జీతం తో కుటుంబాల గడవడం కష్టతరంగా ఉందని వాపోయారు. విఆర్ఎ లు విధులు నిర్వహించే క్రమంలో పాముకాటుకు గురై మరణించడం. రీ సర్వేలో భాగంగా విద్యుత్తు (కరెంటు) వైర్లు తగిలి మరణించడం. పని ఒత్తిడి కారణంగా రోడ్డు ప్రమాదాలకు గురై మరణించడం. కార్యాలయం నందు రాత్రి విధులు నిర్వర్తిస్తూ మరణించడం. కారణంగా ఉద్యోగ భద్రత. ఆర్థిక భద్రత లేక తీవ్రమైన నష్టాన్ని చవి చూస్తూ కన్నీరు కార్చడం తప్ప మిగిలింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఆనాటి ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారు పెంచి ఇచ్చిన వేతనంతోనే సరిపెట్టుకుంటూ నేటికీ ఎదురుచూస్తూ జీవనం గడుపుతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలపై సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరుతూ ఉద్యోగుల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కూటమి ప్రభుత్వం యొక్క స్పందన కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఆర్ఏ లు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని ఆకాంక్షించారు.

### విఆర్ఎ లు యొక్క ప్రధానమైన డిమాండ్స్

(1) వీఆర్ఏ లను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ "పే –స్కేల్" ఇవ్వాలి. (2) నామినీ వీఆర్ఏ లను వెంటనే రెగ్యులర్ చేయాలి.(3) ఖాళీలు ఏర్పడి దీర్ఘకాలికంగా భర్తీ చేయని వాచ్ మెన్. అటెండర్. చైన్ మెన్. డ్రైవర్లు. వీఆర్ఓ. పదోన్నతులు వెంటనే కల్పించాలి. మంత్రిని కలిసిన వారిలో జెఏసి రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లూరు సురేష్. మచ్చల అంకయ్య. తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడికి ఘన సన్మానం

### బీటెక్ రవికి పులివెందుల రైతుల అభినందన

పులివెందుల: అంకాలమ్మ గుడురు సచివాలయంలో పనిచేసే ఉద్యోగి మోసం చేసి పారిపోయిన ఘటనలో తీవ్రంగా నష్టపోయిన రైతుల పక్షాన నిలిచిన పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి గారికి మరియు వెంపల్లె టీడీపీ పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి గారికి నేడు ఘన సన్మానం జరిగింది. ఆ క్లిష్ట సమయంలో రైతులకు అండగా నిలబడి, తన సొంత నిధుల నుంచి ఏకంగా ?15 లక్షలు రైతులకు అందించి, ఆయన వారి కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చారు.న్యాయం చేసినందుకు కృతజ్ఞతగా, మోసపోయిన రైతులందరూ అంకాలమ్మ గుడురు టీడీపీ నాయకులు సాంబశివరెడ్డి, బాబు రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఏకమై పులివెందుల టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి గారిని కలిసి, శాలువాలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ?రైతులకు ఆపదలో అండగా నిలిచి, భరోసా ఇచ్చిన బీటెక్ రవి గారిని కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.





# ప్రభుత్వ ఆసుపత్రిలో పిచ్చిమొక్కలు తొలగింపు

వీరబల్లి(పబ్లిక్ టుడే): ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఐదవరోజు ప్రభుత్వ వైద్యశాల నందు గుబురుగా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు.అంటువ్యాధులు వాటి నిర్మూలన చర్యలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అధికారులు మనీష,జయరాం మాట్లాడుతూ వర్షాకాలంలోనే వర్షపు నీరు చుట్టూ ఉండేటటువంటి వ్యర్థ పదార్థాలైన ప్లాస్టిక్ టైర్లు టెంకాయ చిప్పలు నీటి నిలువ గుంతలు డ్రమ్ముల్లో నీటి నిలువ ఉండడం చేత దోమలు చేరి వాటి లార్వా తోటి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని సమయానుకూలంగా పగలు కొన్ని రాత్రి కొన్ని కుట్టే ప్రమాదముంది దీనివలన అతి ప్రమాదకరమైన డెంగ్యూ వైరల్ జ్వరాలు మలేరియా టైఫాయిడ్ వైరల్ జ్వరాలు సోకే ప్రమాదం ఉంది కనుక విద్యార్థులందరూ వీటిపైన అవగాహన కలిగి మీ కుటుంబంలోని వారికి పరిసరాలలోని వారికి తెలియజేసి వాటి నుండి రక్షణ పొందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘు రామయ్య,సి భాస్కర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.